# 'సంక్షేమానికి' ఓటేయాలి

- కాంగ్రెస్‌తో కరెంట్ కష్టాలు తప్పవు
- దేశంలో 24 గంటలు కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- మెదక్ ఎమ్మెల్యే పదాదేవేందర్ రెడ్డి

పాపన్నపేట, నవంబర్ 2 : దేశంలో 24 గంటలు కరెంట్ ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. పాపన్నపేట మండలపరిధిలోని వివిధ గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా కొత్తపల్లిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మండలంలోని అరికెల, తమ్మాయిపల్లి, సీతానగర్, బాచారం, ఎంకెపల్లి, చిత్రియాల్, కొడుపాక గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం 5 గంటల పాటు కరెంటు ఇవ్వలేదన్నారు. వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మూడు గంటలు కరెంటు ఇస్తే సరిపోతుందని అనడం న్యాయమేనా అని ప్రశ్నించారు. ఇంకో నాయకుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతు బంధు పథకాన్ని బంద్ చేస్తామంటున్నారని, ఇది రైతులకు అన్యాయం చేయడమేన్నారు. ప్రజా వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్‌ను తెలంగాణలో బంద్ చేయాలని ప్రజలకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు.


బాచారంలో పూలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రైతు బంధు పథకం ప్రవేశపెట్టామని, తిరిగి అధికారంలోకి రాగానే ఎకరాకు రూ.16,000 ఇవ్వన్నట్లు పద్మాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం రూ.2 వేలు ఇస్తున్న పెన్షన్‌ని అధికారంలోకి రాగానే రూ. 5000లకు పెంచుతామన్నారు. బీఆర్ఎస్‌ని గెలిపిస్తే రూ.400 గ్యాస్ సిలిండర్ ఇస్తామని పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్ పాలనలో మెదక్ ఎంతగానో అభివృద్ధి చెందిందని తెలిపారు. గతంలో ఘనపూర్ ఆనకట్టకు సింగూర్ నీరు రావాలంటే రైతులు రాస్తారోకో, ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. సీఎం కేసీఆర్ సింగూర్ నీటిని కేవలం మెదక్ జిల్లాకే వాడుకునేలా జీవో తెచ్చారని ఎమ్మెల్యే వివరించారు. మైనంపల్లి వంటి నాయకులు ఓట్ల కోసం తోచిన హామీలు ఇస్తారని, వాటిని నమ్మవద్దని సూచించారు. ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రజలను పద్మాదేవేందర్‌రెడ్డి కోరారు. పాపన్నపేట మండలంలో ఎమ్మెల్యేకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు కుమ్మరి జగన్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, నాయకులు సోములు, శ్రీనివాస్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ఆంటోని, దుర్గయ్య, వెంకటేశం ఉన్నారు.

**చర్చిలో పద్మాదేవేందర్‌రెడ్డి ప్రార్థనలు**

గాజులగూడెం చర్చిలో పద్మాదేవేందర్‌రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిత్రియాల్ గ్రామంలో కాంగ్రెస్ పారీకి చెందిన 50 మంది యువకులు పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.


కొత్తపల్లిలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న పద్మాదేవేందర్‌రెడ్డి


గాజులగూడెంలోని చర్చిలో ప్రార్థన చేసిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి


రామాయంపేట పట్టణంలోని జాతీయ రహదారిపై అర్ధరాత్రి రికార్డులు తనిఖీ చేస్తున్న ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

# పోలీస్ రూల్స్ పాటించాలి

- మెదక్ ఎస్పీ రోహిణి ప్రియదర్శిని
- రామాయంపేటలో కేంద్ర బలగాలతో కవాతు

రామాయంపేట, నవంబర్ 2 : పోలీస్, ఎన్నికల నిబంధనలను పాటించనివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మెదక్ ఎస్పీ రోహిణి ప్రియదర్శిని హెచ్చరించారు. బుధవారం రాత్రి రామాయంపేటలో ఎస్పీ పర్యటించి, పట్టణంలోని కేంద్ర బలగాలతో పోలీస్ కవాతు నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జాతీయ రహదారిపై వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాలన్నారు. వాహనాల్లో రూ.50 వేల కంటే ఎక్కు వ డబ్బు ఉంటే సీజ్ చేస్తామని తెలిపారు. డబ్బులు ఎక్కువగా ఉంటే వాటికి సంబంధించిన పేపర్లు ఉండాలన్నారు. ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. ఎస్పీ వెంట తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి, రామాయంపేట సీఐ లక్ష్మీబాబు, ఎస్సైలు రంజిత్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

# అక్రమ నిల్వలపై సమాచారం ఇవ్వాలి

- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎండీ అబ్దుల్ రజాక్

మెదక్, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ) : సాధారణ ఎన్నికలు 2023, కోడ్ అమలులో భాగంగా తనిఖీలు ముమ్మరంగా జరుగుతున్నాయి. మద్యం అక్రమ నిల్వ, గోడౌన్‌లో అక్రమ నిల్వలు, అక్రమాల సంబంధించిన సమాచారం ఉంటే ప్రజలు జిల్లా కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ అబ్దుల్ రజాక్ కోరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత ఇప్పటి వరకు 210 కేసులు నమోదయ్యాయని, 60 మందిని అరెస్టు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 335.66 లీటర్ల మద్యం, 125 లీటర్ల బీరును స్వాధీనం చేసుకున్నామన్నారు. 1.05 కిలోల ఎండు గంజాయి, ఏడు బైక్‌లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మద్యం నిల్వలతోపాటు అమ్మకాలపై ప్రజలకు సమాచారం ఉంటే వెంటనే కంట్రోల్ రూమ్ ఫోన్ నంబరు 9441401084 ఫోన్ చేయాలన్నారు. టోల్ ఫ్రీ నంబరు 18004252523 కూడా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. 2023 ఎన్నికలలో నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా డిపార్ట్‌మెంట్‌కు సహకరించాలని ఆయన కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**BUSINESS OFFER**

★ ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# నేడు ఢిల్లీలో పెన్షన్ చేతన్ ర్యాలీ

- టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్



శంషాబాద్ ఎయిర్ పోర్టులో మాట్లాడుతున్న టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు జగదీశ్వర్, జిల్లా అధ్యక్షుడు నరేందర్

మెదక్, నవంబర్2 (నమస్తే తెలంగాణ): కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)రద్దు చేసి, పాత పెన్షన్ ప్రవేశ పెట్టాలన్న ప్రధాన డిమాండ్‌తో ఈ నెల 3న (శుక్రవారం) చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్ తెలిపారు. ఢిల్లీ వెళ్తూ శంషాబాద్ ఎయిర్‌పోర్టులో టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్‌తో కలిసి ఆయన గు రువారం మాట్లాడారు. అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య పిలుపుతో టీఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఢిల్లీలోని రాంలీలా మైదానంలో చేతన్ ర్యాలీ చేపట్టామన్నారు. నూతన పెన్షన్, ఆదాయ పన్ను పరిమితి పెంపు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ విధానం రద్దు డిమాండ్ల సాధనకు దేశవ్యాప్త ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. వారి వెంట టీఎన్జీవో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, కస్తూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి తదితరులున్నారు.

# తనిఖీలు

- తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో రూ.90 లక్షల నగదు పట్టివేత

రామచంద్రాపురం, నవంబర్ 2 : ఎన్నికల నేపథ్యంలో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు. తెల్లాపూర్ మున్సిపల్‌లో బుధవారం రాత్రి కొల్లూర్ పోలీసులు, ఫ్లయింగ్ స్క్వాడ్ టీం వాహనాలను తనిఖీలు చేస్తుండగా తెల్లాపూర్ నుంచి కొల్లూర్ వైపు ఓ వ్యక్తి స్కూటి (టీఎస్15ఈక్యూ 5603)పై రెండు బ్యాగులు పెట్టుకొని వెళ్తున్నాడు. పోలీసులకు అనుమానం వచ్చి బ్యాగులను తనిఖీ చేయడంతో అందులో రూ.90 లక్షలు నగదు ఉన్నది. నగదుకు సంబంధించి సరైన పత్రాలు లేకపోవడంతో పోలీసులు నగదును సీజ్ చేశారు. తనిఖీల్లో ఇన్ స్పెక్టర్ సంజయ్‌కుమార్, ఎఫ్ఎస్‌టీ ఇన్‌చార్జి వెంకటరమణ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# దివ్యాంగులను విస్మరించిన బీజేపీ

**దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కార్యదర్శి అడివయ్య**


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి అడివయ్య

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 2 : ఎన్నికల మ్యానిఫెస్టోలో దివ్యాంగుల సంక్షేమాన్ని రాజకీయ పార్టీలు విస్మరించాయని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కార్యదర్శి అడివయ్య మండిపడ్డారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడివయ్య మాట్లాడుతూ.. తెలంగాణలో 43 లక్షల మంది దివ్యాంగులు ఉన్నారన్నారు. దివ్యాంగుల సంక్షేమంపై రాజకీయ పార్టీలకు ఎందుకు చిత్తశుద్ధి లేదని ప్రశ్నించారు. ధరలకు పెరుగుదలకు అనుగుణంగా పింఛన్లు రూ.10 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దివ్యాంగుల చట్టాలను అమలు చేయడం లేదని, అమలులో ఉన్న చట్టాలను రద్దు చేయడానికి కుట్రలు చేస్తున్నదని విమర్శించారు. రాజకీయ పార్టీలు దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళిక ప్రకటించాలని డిమాండ్ చేశారు. దివ్యాంగుల సంక్షేమాన్ని విస్మరించిన బీజేపీ, దాని మిత్రపక్షాలను ఓడిస్తామన్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా గౌరవాధ్యక్షుడు బస్వరాజు, నేతలు యశోద్, దుర్గ, కవిత, చంద్రమ్మ, యాదగిరి, స్వరూప, శ్రీనివాస్, చంద్రం, శ్రీకాంత్, మాణిక్యం పాల్గొన్నారు.

# పటాన్‌చెరు కాంగ్రెస్‌లో 'వి'చిత్రం

- ఎమ్మెల్యే టికెట్ రాకపోయినా నీలం, కాటా ఎవరికివారే ప్రచారం

సంగారెడ్డి, నవంబర్ 2 (నమస్తే తెలంగాణ) : పటాన్‌చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి చూసి సొంత పార్టీ నేతలను నివ్వెరపరుస్తోంది. ఎమ్మెల్యే అభ్యర్థులను కాంగ్రెస్ అధిష్ఠానం ఇంకా ప్రకటించలేదు. శుక్రవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్నది. అయినా పటాన్‌చెరు నియోజకవర్గానికి అభ్యర్థిని ప్రకటించకపోవడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో అసంతృప్తి నెలకొన్నది. టికెట్ ఆశిస్తున్న కాటా శ్రీనివాస్‌గౌడ్, ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన నీలం మధు ముదిరాజ్ తమకే ఎమ్మెల్యే టికెట్ వస్తుందని ప్రచారం చేసుకుంటున్నారు. అంతటితో ఆగకుండా తమ ఫొటో, కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుతో పోస్టర్లు రూపొందించి ఓటు వేయాలంటూ ప్రచారం చేస్తున్నారు. టికెట్ ప్రకటించకముందే ఇద్దరు నేతలు పోటాపోటీగా ప్రచారం చేసుకోవడంపై కాంగ్రెస్ కేడర్ విస్మయం వ్యక్తం చేస్తోంది. శ్రీనివాస్‌గౌడ్, నీలం మధు ఎవరికివారే ప్రచారం చేసుకుంటుండంతో కాంగ్రెస్ శ్రేణులు ఎవరివైపు నిలవాలో తెలియక సతమతం అవుతున్నారు. అలాగే అధిష్ఠానం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657